# 20

## సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017

## ప్రథమ భాష - తెలుగు - పేపర్ I

### పార్టు - ఎ & బి

**తరగతి : 9)** **(మార్కులు: 40)** **(సమయం: 2.45 ని॥**

---

**మార్కులు: 30** **పార్టు-ఎ**

*విద్యార్థులకు సూచనలు:*

1) పార్టు - 'ఎ' ప్రశ్నలకు సమాధానపత్రంలో జవాబులు రాయాలి.
2) పార్టు - 'బి' ప్రశ్నలకు ప్రశ్నాపత్రములోనే జవాబులు రాసి, సమాధాన పత్రానికి జతచేయాలి.
3) మొదటి 15 నిమిషాలు ప్రశ్నాపత్రం చదువుకోవడానికి వినియోగించాలి.
4) ప్రతి ప్రశ్నకు కోరిన విధంగా జవాబు రాయాలి. అంతర్గత ఎంపిక వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అని గమనించాలి.

* * *

*I. అవగాహన-ప్రతిస్పందన: (12 మార్కులు)*

*1. క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం వ్రాయండి.* *1×4=4*

పగ యడగించు టెంతయు శుభం, బదిలెస్స, యడంగునే పగం
బగ ? పగగొన్న మార్కొనక పల్కక యుండగ వచ్చునే ? కడుం
దెగ మొదలెత్తి పోపగ దీర్పగ వచ్చిన గ్రౌర్యమొందు, నే
మిగతి దలంచినం బగకు మేలిమి లేమి ధ్రువంబు గేశవా!

స్నానంబుల్ నదులందు జేయుట గజస్నానంబు చందంబగున్
మౌనంబొప్ప జపించు వేద మటవీ మధ్యంబులో నేడ్పగున్
నానా హోమములెల్ల బూడిదలలోన న్వేల్చు నెయ్యైచను
న్నీ నామోక్తియు నీ పదాబ్జరతియున్ లేకున్న నారాయణా!

**[ Turn Over...**

2. ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పూరించి, భావాన్ని రాయండి. 1×4=4

ఆ దుర్యోధనుడంత ......................................

..........................................................

..........................................................

......................................శ్రీ వొందినన్.

గాజుం బూస యనర్ఘ రత్నమగునా ?....................

..........................................................

..........................................................

......................................భర్గా! పార్వతీ వల్లభా!

3. క్రింది పరిచిత గద్యభాగాన్ని చదవండి. ఇచ్చిన నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 4×1=4

ఆ రాత్రి నేను భోజనం మానేసి డ్రాయింగు బోర్డు దగ్గరే పనిలో నిమగ్నుణ్ణై మర్నాడు ఉదయం ఒక గంట మాత్రమే విరామం తీసుకొని ఏదో తిన్నాననిపించి మళ్ళీ పనిలో పడ్డాను. ఆదివారం ఉదయానికి దాదాపుగా పని పూర్తి కావస్తుండగా హఠాత్తుగా ఎవరో అక్కడ మసిలినట్టుగా అనిపించింది. చూద్దును కదా ప్రొ॥ శ్రీనివాసన్ నన్ను కొంత దూరం నుంచి పరికిస్తున్నాడు. ఆయన నా పని ప్రగతిని చూడడానికి జింఖానా నుండే నేరుగా తన టెన్నిస్ డ్రస్‌లో వచ్చేసాడు. నా పనితీరు పరిశీలించాక ప్రొ॥ శ్రీనివాసన్ నన్ను ఆప్యాయంగా కావిలించుకొని ప్రశంసాత్మకంగా వెన్నుతట్టాడు. 'నాకు తెలుసు నిన్ను ఒత్తిడి చేస్తున్నానని. అసాధ్యమైన పరిస్థితికి నెడుతున్నానని కూడా తెలుసు. కానీ నువ్వింత చక్కగా ఈ పనిని పూర్తి చేయగలవని ఊహించలేదు' అన్నాడు.

ప్రశ్నలు:

అ) కలాం చేస్తున్న పని ఎప్పటికి పూర్తికావొచ్చింది?

ఆ) పనిచేస్తున్న కలాంను ఎవరు పరిశీలిస్తున్నారు?

ఇ) ప్రొఫెసర్ శ్రీనివాసన్ కలాంను ఏవిధంగా అభినందించాడు?

ఈ) పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

[ Contd...3

20



II. స్వీయరచన: (18 మార్కులు)

అ) క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 4×2=8

4. 'శాంతికాంక్ష' పాఠ్యభాగం రచించిన కవిని గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

5. 'లేఖ' ప్రక్రియను వివరించండి.

6. జంఘాలశాస్త్రి మంచి వక్త అని ఎట్లు చెప్పగలవు?

7. పిసినారియైన దుర్మార్గుడు రాజు కాలేడు అని ఎట్లు చెప్పగలవు?

ఆ) క్రింది ప్రశ్నలకు 10 లేక 12 వాక్యాల్లో సమాధానం రాయండి. 2×5=10

8. 'శివతాండవం' పాఠంలో మీకు నచ్చిన ఒక వర్ణనాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

(లేదా)

ధర్మరాజు శాంతి వచనాలను సొంత మాటల్లో రాయండి.

9. తెలుగు భాష వచ్చికూడా కావాలని ఆంగ్లంలో మాట్లాడే వారు ఎదురై మీతో ఆంగ్లంలో మాట్లాడితే మీకెలా ఉంటుంది? మీరేం చేస్తారు?

(లేదా)

'కోరిక, నమ్మకం, ఆశపెట్టుకోవడం' అనే మూడు అంశాల మీద ఎందుకు పట్టుసాధించాలి?

* * * * *

Regd. No. : 20-A Marks :

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017

## ప్రథమ భాష - తెలుగు - పేపర్ I

### పార్టు - బి

(మార్కులు: 10)

తరగతి: 9

| విద్యా ప్రమాణాలు | అవగాహన-ప్రతిస్పందన | వ్యక్తీకరణ-సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 నుండి 3 = 3 | 4 నుండి 9 = 6 | 20 | | |
| కేటాయించిన మార్కులు | 12 | 18 | 10 | 40 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు:.............................. సెక్షన్:...................... రోల్ నం.:..............................

విద్యార్థులకు సూచనలు:

1) ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబులను బ్రాకెట్లలో గుర్తించండి.

2) పార్టు-'బి' కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నాపత్రంలోనే రాసి, పార్టు-ఎ సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

* * *

*III. భాషాంశాలు: (10 మార్కులు)* *20×½ =10*

ఈ క్రింది ప్రశ్నలలో సరైన సమాధానాన్ని ఎన్నుకొని బ్రాకెట్లలో రాయండి.

1. అమ్మ <u>అంకము</u> బిడ్డకు సింహాసనం లాంటిది. ( )

   (అర్థం గుర్తించండి)

   అ) పొగడ్త ఆ) ఒడి ఇ) గారాబం ఈ) మనసు

2. అన్ని దుఃఖాలకూ <u>కాంక్ష</u> లే మూలకారణం. ( )

   (అర్థం గుర్తించండి)

   అ) కోపం ఆ) ఆకలి ఇ) కోరిక ఈ) నవ్వు

3. <u>అకూపారం</u>లో కెరటాలకు అంతువుండదు. ( )

   (పర్యాయపదాలను గుర్తించండి)

   అ) సముద్రం, నుయ్యి ఆ) జలధి, చెరువు

   ఇ) సముద్రం, జలధి ఈ) చెట్టు, పుట్ట

[ Turn Over...

4. దేవతలు సురాపానం చేసి సురులుగా ప్రసిద్ధి అయ్యారేమో! ( )
***(గీత గీసిన పదాలకు తగిన సమానార్థక పదం గుర్తించండి)***
అ) అమరులు ఆ) సమరులు ఇ) తరులు ఈ) కురులు

5. 'దశరథుని కుమారుడు' వ్యుత్పత్త్యర్థం ఇచ్చే పదం ఏదో గుర్తించండి ( )
అ) దశరథుడు ఆ) దాశరథి ఇ) దాసి ఈ) గాసి

6. 'నాశనం లేనిది' అనే వ్యుత్పత్త్యర్థం ఇచ్చే పదం ఏది ? ( )
అ) అక్షరం ఆ) మత్సరం ఇ) వత్సరం ఈ) తాత్సారం

7. మూడడుగుల కొలతలో ఇమడనిది ఏనుగు. ( )
***(గీత గీసిన నానార్థాలకు సరిపోయే పదాన్ని గుర్తించండి)***
అ) గజం ఆ) అజం ఇ) హజం ఈ) నిజం

8. అంబని తలచుకొని-పని మొదలుపెట్టు. ( )
***(నానార్థాలను గుర్తించండి)***
అ) కంబము, లంబము ఆ) అమ్మ, పార్వతి
ఇ) ఆకాశం, నేల ఈ) దిక్కు, మొక్కు

9. కార్యము సాధించే సామర్థ్యం వున్న వాళ్ళని కార్యసాధకులు అంటారు. ( )
***(వికృతి పదాన్ని గుర్తించండి)***
అ) కజ్జము ఆ) కర్జము ఇ) బీజ్జలము ఈ) కజ్జలము

10. అక్కున చేర్చుకున్న అమ్మ ప్రేమ ఆకాశం. ( )
***( ప్రకృతి పదాన్ని గుర్తించండి)***
అ) సుంకము ఆ) వంక ఇ) అంకము ఈ) జింక

11. 'విదురాది' అనే పదాన్ని విడదీయండి. ( )
అ) విదుర+అది ఆ) విదుః+అది
ఇ) విదురు+యాది ఈ) విదుర్+అది

12. "అయ్యయ్యో" ఏ సంధి ? ( )
అ) అత్వ సంధి ఆ) ఆమ్రేడిత సంధి
ఇ) ప్రాతాది సంధి ఈ) సవర్ణదీర్ఘ సంధి

[ Contd...3

13. 'మీకు + అసాధ్యము' సంధి ఏర్పడ్డాక పదమేది ? ( )

అ) మీకునసాధ్యము ఆ) మీకు యసాధ్యము

ఇ) మీకసాధ్యము ఈ) మీకాసాధ్యము

14. 'ఆరు సంవత్సరాలు' ఏ సమాసం ? ( )

అ) ద్వంద్వ ఆ) బహువ్రీహి ఇ) రూపక ఈ) ద్విగు

15. 'స్వభాష' పదానికి విగ్రహవాక్యం గుర్తించండి. ( )

అ) స్వంతము యొక్క భాష ఆ) స్వీయమైన భాష

ఇ) స్వర్గము యొక్క భాష ఈ) సౌలభ్యమైన భాష

16. 'కాటుక కొండ' ఏ సమాసమో తెలపండి. ( )

అ) ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసము

ఆ) రూపక సమాసము

ఇ) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము

ఈ) షష్ఠీ తత్పురుష సమాసము

17. 'కొఱకు,' ఏ గణము ? ( )

అ) నగణము ఆ) మగణము

ఇ) యగణము ఈ) తగణము

18. 'మ, స, జ, స, త, త, గ' గణాలు ఏ వృత్తానివి ? ( )

అ) చంపకమాల ఆ) శార్దూలం

ఇ) ఉత్పలమాల ఈ) మత్తేభం

19. 'నెమ్మి దన పింఛమ్ము నెమ్మి విప్పిన యట్లు ఆడెనమ్మా! శివుడు! ( )

ఏ అలంకారం ?

అ) స్వభావోక్తి అలంకారము ఆ) రూపకాలంకారము

ఇ) దృష్టాంతాలంకారము ఈ) ఉపమాలంకారము

20. "బింబ ప్రతిబింబత్వం" వాక్యాలలో ఉన్నట్లయితే అది ఏ అలంకారం ( )

అ) రూపక ఆ) ఉత్ప్రేక్ష

ఇ) దృష్టాంత ఈ) ఉపమా

* * * * *